## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

- క్యాన్సర్ మందుల ధరలు తగ్గడంతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల





# DD9 వార్త

తెలుగు దినపత్రిక


## హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

- హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు




www.dd9vartha.com | సంపుటి: 1 | సంచిక: 38 | ఆదివారం, సెప్టెంబర్ 14, 2025 | పేజీలు: 06 | వెల: 3/-




## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

- సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి
- సుప్రీం ధర్మాసనం సూచన

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13(డిడీ9 వార్త ):**
పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

- తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబరు13(డిడీ9 వార్త ):**
కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా

మిగతా 2లో..



## దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ



**ఇంఫాల్,సెప్టెంబరు13(డిడీ9 వార్త ):**
మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, ముువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు,

మిగతా 2లో..

## కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

- రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం
- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



2లో..

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- 2లక్షల ఉద్యోగాల హామిని విస్మరించిన రేవంత్
- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్ధిపేట,సెప్టెంబరు13(డిడీ9 వార్త ):**
గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు..

మిగతా 2లో..

## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

- అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



4లో..

## నేడు ఇండియా, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్

- 2025 ఆసియా కప్‌లో జరగనున్న కీలక పోరు
- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్రికెట్ అభిమానులు



5లో..